ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.09.07.2025 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణకు అవసరమైన యూరియా సరఫరా చేయనున్నట్లు కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రి జెపి నడ్డా తెలిపారు.
2. తెలంగాణ పెట్టుబడులకు స్వర్గధామమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభివర్ణించారు.
3. రాష్ట్రంలో కల్తీ కల్లు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హెచ్చరించారు. కూకట్ పల్లిలో నిన్న జరిగిన కల్తీ కల్లు కేసులో నిందితులను అరెస్టు చేశారు.
4. కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ రోజు కార్మికులు దేశవ్యాప్త బంద్ నిర్వహించారు. కార్మికుల సమ్మెతో సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగింది.

-------------------------

**NADDA**

తెలంగాణలో రైతుల వాస్తవ డిమాండ్‌ను తీర్చేందుకు అనుగుణంగా యూరియా సరఫరాను చేయాలని కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రి జెపి నడ్డా అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి నడ్డాతో సమావేశమై రాష్ట్రంలో ఎరువుల లభ్యత గురించి చర్చించారు. ఖరీఫ్ సీజన్ గరిష్ట స్థాయికి చేరుకోవడానికి ఈనెల, వచ్చే నెల వరకు నిరంతరాయంగా యూరియా సరఫరా చేయాలని ముఖ్యమంత్రి అభ్యర్థించారు. ఈ సందర్భంగా పీఎం పునరుద్ధరణ, అవగాహన కల్పన, పోషణ కార్యక్రమం గురించి కేంద్ర ఎరువుల శాఖ కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రా వివరించారు.కాగా ఈ పథకం

రాష్ట్ర ప్రభుత్వాలు రసాయన ఎరువుల అధిక వినియోగాన్ని తగ్గించడానికి ఎరువుల స్థిరమైన సమతుల్య వినియోగాన్ని ప్రోత్సహించడానికి దోహదపడుతుంది.

**NSD**

----------------------------

**BHATTI**

తెలంగాణ "ఆధునికత పురోగతి నగరం రాష్ట్రం" అని పెట్టుబడులకు స్వర్గధామమని, సమ్మిళిత అభివృద్ధికి ఒక నమూనా అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభివర్ణించారు. ఈరోజు హైదరాబాద్‌లోని సోమాజిగూడలో పరిశ్రమల సమాఖ్య CII నిర్వహించిన చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్స్ (CFO) సమావేశంలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలోని వేగవంతమైన పట్టణ విస్తరణను పెట్టుబడిదారులకు అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను భట్టి విక్రమార్క వివరిస్తూ, తెలంగాణ బహుళ డైనమిక్ పట్టణ కేంద్రాలకు నిలయమని- వీటిలో హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ సిటీలు ఉన్నాయని త్వరలో, పారిశ్రామిక కార్యకలాపాలను ప్రోత్సహించడానికి "ఫ్యూచర్ సిటీ" రానుందని అన్నారు.  "ప్రభుత్వం, పరిశ్రమలు పారిశ్రామికవేత్తలు ఒక కుటుంబమని చెప్తూ.. మనందరం కలిసి తెలంగాణను మారుద్దామని అన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (CSR) విధులను కేవలం విద్య కోసం మాత్రమే కాకుండా మహిళలు, రైతుల సాధికారత కోసం కూడా ఉపయోగించుకోవాలని ఉప ముఖ్యమంత్రి పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు.

**PN**

------------------------------

**TODDY**

హైదరాబాద్ కూకట్‌పల్లి ప్రాంతంలో నిన్న జరిగిన కల్తీ కల్లు ఘటనతో సంబంధం ఉన్నవారిని అరెస్టు చేశారు. రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు  ఈ రోజు నిమ్స్ ఆసుపత్రులలో

బాధితులను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నిన్న మొత్తం 19 మంది కల్తీ కల్లు తాగి అస్వస్థులు అయ్యారని అన్నారు. వారిలో 15 మంది నిమ్స్ ఆసుపత్రిలో, ఇద్దరు గాంధీ ఆసుపత్రిలో, మరో ఇద్దరు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, ఈ సంఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించిందని, సంబంధిత కల్లు దుకాణాలను మూసివేసి, నిందితులపై చర్య తీసుకుంటున్నట్లు  చెప్పారు.  విషపూరిత కల్లు నమూనాలను విశ్లేషణ కోసం రసాయన ప్రయోగశాలకు పంపామని, ఫలితాల కోసం ఎదురు చూస్తున్నామని మంత్రి చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నకిలీ కల్లు సరఫరా దారులపై  కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**PN**

----------------------------

**VIVEK SWAMY**

కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకమైన పరిపాలనకు, కార్మికుల హక్కులకు, ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి కట్టుబడి ఉందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి అన్నారు. ఈరోజు నాంపల్లిలోని గాంధీ భవన్‌లో పార్టీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో వివేక్ మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ దశాబ్ద పాలనలో సామాన్య ప్రజలు మంత్రిని కలవడానికి అనుమతి లభించలేదని విమర్శించారు. ఈనాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వంలో అందరు మంత్రులు అందుబాటులో ఉన్నారని అన్నారు. ప్రజలకు, మంత్రులకు మధ్య ముఖాముఖిని ఏర్పాటు చేసినందుకు పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ను కూడా వివేక్ అభినందించారు.

**PN**

------------------------------

**SIGACHI**

సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో జాడ తెలియని 8 మంది ఆచూకి ఇంకా తెలియరాలేదు. రాహుల్, శివాజి, వెంకటేష్, విజయ్, అఖిలేష్, జస్టిన్, రవి, ఇర్ఫాన్ లు పూర్తిగా మంటలకు ఆహూతి అయి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ప్రయోగశాలకు పంపిన 100 నమూనాలలో వీరి డీఎన్ఏ ఎవరికి మ్యాచ్ కాలేదని అధికారులు తెలిపారు. వీరి బంధువులను అధనపు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఓదార్చారు.

**PTC/SR**

----------------------------

**ములుగు జిల్లా**

ములుగు జిల్లా విద్యాశాఖ, దిశా ఫౌండేషన్,ఈఎల్ఎఫ్ ఇంగ్లీష్ సౌజన్యంతో రెండవ దశలో జిల్లాలోని 50 ప్రాథమిక పాఠశాలల్లో లర్న్ టు రీడ్ 90 రోజుల విద్యా కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలో విద్యాశాఖ, దిశా ఫౌండేషన్ సౌజన్యంతో ఇంగ్లీష్ బోధన కోసం చేపట్టిన కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో విజయవంతం చేయాలని అన్నారు.

------------ **బైట్ సీతక్క** ---------

**PTC/Mulugu**

--------------------

**BREAK**

ఆకాశావాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

-------------------------------

**BANDI SANJAY**

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో పదవ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులకు సైకిళ్ళను పంపిణి కార్యక్రమాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఈ రోజు ప్రారంభించారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో బండి సంజయ్ మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని చూసి తాను స్ఫూర్తి పొంది ప్రజలకు మద్దతుగా నిలుస్తున్ననన్నారు.  బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో బాలికలకు సైకిళ్లు ఇస్తే బాగుంటుందని కలెక్టర్ ప్రతిపాదిండంతో, ఈరోజు 10 వ తరగతి విద్యార్థులకు సైకిల్ లు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. విద్యా రంగానికి ప్రధానమంత్రి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు.

**PTC KRMN**

------------------------------

**జోగులాంబ గద్వాల జిల్లా - ఎరువుల విక్రయం**

దుకాణ యజమానులు ఇక నుంచి ఈ పాస్ యంత్రాల ద్వారానే ఎరువులు విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ సూచించారు. **జోగులాంబ గద్వాల జిల్లా** ఐజ మండలం ఎక్లాస్ పూర్ గ్రామంలో ఎరువుల దుకాణ డీలర్లతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. ప్రతి దుకాణంలో ఎరువుల సూచి పట్టిక ఏర్పాటు ఉండాలని కొనుగోలు చేసిన వాటికి రసీదులు ఇవ్వాలని, కాలం చెల్లిన మందులు విక్రయించ రాదని ఆదేశించారు.

**పీటీసీ/జోగులాంబ గద్వాల జిల్లా**

-----------------------

**SINGARENI**

సింగరేణి వర్కర్స్ సంయుక్త కార్యాచరణ కమిటీ పిలుపునిచ్చిన దేశవ్యాప్త ఒకరోజు సమ్మెకు స్పందనగా సింగరేణి భూగర్భ, ఓపెన్-కాస్ట్ గనుల కార్మికులు ఈ రోజు సమ్మె చేయడంతో బొగ్గు ఉత్పత్తి ఆగిపోయింది. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు కొత్త కార్మిక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, INTUC, AITUC, TBGKS వంటి కార్మిక సంఘాలు నిరసనలు చేపట్టాయి. అత్యవసర సిబ్బంది మినహా, కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. సంస్థ కార్యకలాపాలకు అంతరాయం కలిగింది. భూపాలపల్లి డివిజన్‌లో ఆరు వేల మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి దెబ్బతింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బొగ్గు గనుల చుట్టూ భద్రతను కట్టుదిట్టం చేశారు. నిరసనలలో వందలాది మంది కార్మికులు నల్ల బ్యాడ్జ్ లు ధరించి నిరసన ప్రదర్శనలు, ధర్నాలు జరిపారు.  మరికొన్ని చోట్ల, KTPP JAC కింద విద్యుత్ కార్మికులు వరంగల్‌లోని చెల్పూర్‌లోని కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్‌లో కూడా ప్రతిపాదిత విద్యుత్ రంగ ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని, విద్యుత్ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలు తెలిపారు. జిల్లాలోని బ్యాంకు ఉద్యోగులు కూడా ఈ నిరసనల్లో పాల్గొన్నారు. మునుగోడులో CITU దాని అనుబంధ సంస్థలు కష్టపడి సంపాదించిన కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆరోపిస్తూ తీవ్ర నిరసన తెలిపారు.

**PTCs**

-----------------------------

**ADD SINGARENI**

హైదరాబాద్ లో కూడా భారత్ బంద్ సందర్భంగా బాగ్ లింగంపల్లిలో కార్మికులు, రోజు వారి కూలీలు ఇతర కార్యకర్తలు కొత్త కార్మిక చట్టాలను రద్దు చేసి ప్రామాణిక కార్మిక సంఘాలను అమలు చేయాలని ర్యాలీ నిర్వహించారు.

**PN**

-------------------------

**సంగారెడ్డి బంద్**

సార్వత్రిక సమ్మెలో భాగంగా ఈ రోజు సంగారెడ్డి జిల్లాలో పెద్ద సంఖ్యలో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. శ్రద్ధ స్కూల్ గ్రౌండ్ నుండి కలెక్టరేట్ వరకు భారీ కార్మిక ప్రదర్శన నిర్వహించారు.

**SANGAREDDY. PTC**

-------------------------

**RBVRR తెలంగాణ పోలీస్ అకాడమీ**

రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి - రవాణా శాఖలో పలు కీలక పోస్టులు భర్తీ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు - రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ - తెలియజేశారు. ఇందులో భాగంగా - ఇప్పటికే 113 AMVI పోస్టులు, 54 రవాణా కానిస్టేబుల్ పోస్టులు, 10 జూనియర్ అసిస్టెంట్ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తయిందని చెప్పారు. రాజ్ బహదూర్ వెంకట రామిరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీ లో శిక్షణ పొందిన - 96 మంది AMVI ల పాసింగ్ ఔట్ పెరేడ్ లో ముఖ్య అతిథిగా హాజరై గౌరవ వందనం స్వీకరించారు. నాలుగు నెలల శిక్షణ పూర్తి చేసుకున్న 96 మంది AMVI లలో - అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన AMVI లకు - మంత్రి - అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా - పోలీస్ అకాడమీ లో ప్రత్యేక శిక్షణ తీసుకున్న AMVI లను ఉద్దేశించి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ - రోడ్డు ప్రమాదాలు నివారించడానికి మీ శక్తి ఉపయోగించి, డెత్ రేట్ తగ్గించాలనీ - ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన కల్పించాలనీ - సూచించారు.

**పీఎస్**

-----------------------

## WEATHER

రాష్ట్రంలో ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురియనున్నాయి. కాగా కొన్ని జిల్లాల్లో కూడా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. అన్ని జిల్లాల్లో ఇదురు గాలుల వీచవచ్చు.

**PN**